RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 18 పేజీలు - 04 వెల - 04/- సోమవారం14 అక్టోబర్ 2024

## డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల వడ్డీ లేని రుణం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
ఏపీలో డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో రూ.50 వేల రాయితీ కూడా ఇవ్వనుంది. రాయితీ పోనూ మిగతా రుణంపై వడ్డీ ఉండదు. వ్యాపారం, చిన్నతరహా కుటీర పరిశ్రమలు, తయారీ, సేవా రంగంలో ఉన్నవారికి ఈ రాయితీ రుణాలు ఇవ్వనుంది. తీసుకున్న మొత్తాన్ని 24 నుంచి 60 నెలల్లో వాయిదా పద్ధతుల్లో తీర్చాల్సి ఉంటుంది. రాయితీని చివర్లో మినహాయిస్తారు.

# ప్రభుత్వ అప్పులకు కారణమెవరు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు ఎందుకు అప్పుల పాలయ్యారో చెప్పాల్సిన బాధ్యత కూడా వైసీపీ మీదే ఉందనేది టీడీపీ వాదన.

అప్పు చేసి పప్పు కూడు. ఇది చాలా ఫేమస్ సామెత.

అప్పైనా సరే పప్పుతో అన్నం తినాలనేది పాత మాట. బాకీ చేసి మరీ లగ్జరీ లైఫ్ లీడ్ చేయడం ఇప్పటి ట్రెండ్. అది పబ్లిక్ అయినా పవర్‌లో ఉన్న ప్రభుత్వం అయినా. అప్పు చేయడం మొదలుపెడితే తమ కంటే బాగా ఎవరూ అప్పుచేయలేరంటున్నారు. అయితే ఏపీకి సంబంధించిన ఓ న్యూస్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తుంది. ఏపీ ప్రభుత్వం అప్పుల పాలైందనేది తెలిసిందే. అయితే ఏపీ ప్రజలు కూడా అప్పుల్లో నెంబర్ వన్‌గా ఉన్నారట. రాష్ట్రము, రాష్ట్ర ప్రజలు అప్పుల్లో ఉండటానికి కారణమేంటి.?అప్పులు చేసే విషయంలో ఆంధ్రుడ్ని కొట్టేవారే లేరంట..!





అప్పు అంటే కొందరికి కరెంట్ షాక్ కొట్టినంత భయం. మరికొందరు మాత్రం అప్పే కదా అని లైట్ తీసుకుంటారు. అలా అప్పు చేసేందుకు ఏపీ ప్రజలు వెనకాడటం లేదట. అప్పులు చేసే విషయంలో ఆంధ్రుడ్ని కొట్టేవారే లేరంట. కేంద్రప్రభుత్వం రిలీజ్ చేసిన ఓ సర్వే వివరాలు షాక్‌కు గురి చేస్తున్నాయి. అప్పులు చేయడం మొదలుపెడితే ఆంధ్రుడి కంటే ఎవరూ బాగా చేయలేరని ప్రూవ్ చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు అప్పుల బారిలో పడి ఉన్నారని లెక్కలు తెరపైకి వచ్చాయి. రాష్ట్రంలో 18ఏళ్లు దాటిన ప్రతీ లక్షమందిలో సగటున 60వేల మందిపై అప్పుల భారం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రిపోర్ట్ చెబుతోంది

మిగతా 2లో

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### ఏపీకి భారీ వర్ష సూచన.. అప్రమత్తమైన ప్రభుత్వం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
ఈ నెల 14, 15, 16 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలుంటాయని హెచ్చరించిన వాతావరణశాఖ భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లకూ సూచనలు జారీ చేసిన హెూంమంత్రి అనిత పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24%ఇ%7అప్రమత్తంగా ఉండాలన్న హెూం మంత్రికంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికార యంత్రాంగానికి సూచనలుదక్షిణ కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లా ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా బలహీనంగా ఉన్న కాలువ, చెరువు గట్లను పటిష్టం చేయాల్సిందిగా ఆదేశాలుఏలూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి, పల్నాడు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు కూడా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం.

# జగన్ గుడ్‌బుక్.. రెడ్‌బుక్ కు కౌంటరేనా..?

### -క్యాడర్, లీడర్లలో భరోసా కల్పించే స్ట్రాటజీనా.?

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 13:
జగన్ చెప్తున్న గుడ్‌బుక్‌ను వైసీపీ కార్యకర్తలు, ప్రజలే నమ్ముతారా లేదా అన్నది డౌట్‌గా అంటున్నారు సైకిల్ పార్టీ లీడర్లు.మీకు అర్థం అవ్వట్లేదప్ప. మనం ఇప్పుడు పవర్‌లో లేమ్. అందుకే రూటు మార్చాలి. అధికారంలో ఉన్నప్పుడు ఎట్ల చేసినా నడుస్తది. అపోజిషన్‌లోకి వచ్చాక రివర్స్ గేర్ వేయాలి. అందుకే స్ట్రాటజీ మార్చా.. ఇక సెంటిమెంట్‌తో ఆయింట్‌మెంట్ పూయడమే. మంచి చేస్తామని నమ్మించాలి.. మళ్లీ పవర్‌లోకి రావాలి. ఇదే రూట్‌ను ఫాలో అవుతున్నారట ఫ్యాన్ పార్టీ బాస్. వాళ్లు రెడ్‌బుక్ అంటే సార్ గుడ్‌బుక్‌ను తెరమీదకు తెస్తున్నారు. ఇక అంతా సాఫ్ట్ బిహేవియరే ఉంటుందట. క్లీన్‌గా ఉంటూ మళ్లీ క్వీన్‌స్వీప్ చేస్తారట. ఇదంతా సరేకానీ అప్పటి అరాచకం మాటేమిటి అంటోంది టీడీపీ. మాకు నమ్మకం లేదు దొర అంటున్నారట ఏపీ పబ్లిక్.గుడ్‌బుక్‌లో రాసుకున్న వారందరికీ భవిష్యత్‌లో అవకాశాలు, ప్రమోషన్లు..!పవర్ పోయింది. సార్ అపోజిషన్‌లో ఉన్నారు. స్ట్రాటజీ మార్చేశారు. అప్పుడు తగ్గేదేలే అన్నారు. ఇప్పుడు నెగ్గే స్కెచ్‌లో భాగంగా తగ్గుతున్నారు. సిచ్యువేషన్ బాలేనప్పుడు చిల్ అవడమే బెటర్ అన్నట్లుగా.. కాస్త రిలాక్స్ అవుతూనే కొత్త ప్లాన్‌ను ప్లే చేసే ప్రయత్నం చేస్తున్నారు. మేము వెరీ సాఫ్ట్. నో అరాస్‌మెంట్. ఇప్పుడు అంతా గాంధీగిరి. ఈ చెంప మీద కొడితే ఇంకో చెంప చూపిస్తామన్నంత కలరింగ్ ఇస్తున్నారు. టీడీపీ రెడ్‌బుక్ తెస్తే తాము గుడ్‌బుక్‌ను తీసుకొస్తామంటున్నారు.




మిగతా 2లో

## గ్రామాల అభివృద్ధికి నేడు తొలి అడుగు

### కంకిపాడులో 'పల్లెపండగ'కు ఉపముఖ్యమంత్రి పవన్ హాజరు

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
రాష్ట్రంలో గత ఐదేళ్లూ తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి సోమవారం అడుగు పడ నుంది. 'పల్లెపండగ వారోత్సవాల్లో భాగంగా రూ.4500 కోట్లతో చేపట్టే 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో నిర్వహించే కార్యక్ర మంలో ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. కంకిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన మైదానంలో జరిగే ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. మిగిలిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 20 వరకు కొనసాగే ఈ వారోత్సవాల్లో 30 వేల పనులకు శంకుస్థాపనలు చేయించి, సంక్రాంతి లోగా పనులు పూర్తి చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధిహామీ పథకం లోని మెటీరియల్ నిధులతో గ్రామాల్లో చేపట్ట బోయే అభివృద్ధి పనులపై గత ఆగస్టు 23న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన విషయం తెలిసిందే. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, మరో 500 కిలోమీటర్ల తారు రోడ్లు, 25 వేల గోకులాలు, 10 వేల వాన నీటి సంరక్షణ కందకాలకు పల్లెపండగ వారోత్స వాల్లో శంకుస్థాపనలు చేయనున్నారు.



## టీడీపీ ఆఫీసుపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసులు సీఐడీకి అప్పగింత

**కేసుల విచారణ వేగవంతం చేసేందుకు వీలుగా సీఐడీకి కేసుల బదలాయింపు**

**ప్రస్తుతం మంగళగిరి, తాడేపల్లి పీఎస్ ల పరిధిలో కేసుల దర్యాప్తు**

**రేపు సీఐడీకి ఈ కేసుల ఫైళ్లు అప్పగించనున్న మంగళగిరి డీఎస్పీ**




టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసులను ఏపీ ప్రభుత్వం సీఐడీకి అప్పగిస్తోంది. ఈ కేసుల విచారణ వేగవంతం చేయడానికి సీఐడీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం మంగళగిరి, తాడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కేసుల విచారణ జరుగుతోంది. తాజాగా ప్రభుత్వం నిర్ణయం నేపథ్యంలో, ఈ కేసుల విచారణను సీఐడీకి బదిలీ చేయనున్నారు. రేపు (అక్టోబరు 14) ఈ కేసుల ఫైళ్లను మంగళగిరి డీఎస్పీ సీఐడీకి అప్పగించనున్నారు.

## రణరంగాన్ని తలపించిన దేవరగట్టు బన్నీ ఉత్సవం..!

**కర్రల సమరంలో 100 మందికి గాయాలు**

**కర్నూలు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన సమరం**

**20 మందికి తీవ్ర గాయాలు**

**గాయపడిన వారిని ఆదోని, బళ్లారి ఆసుపత్రులకు తరలింపు**



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# దసరా వేషాలు నంద్యాల సాంస్కృతిక వైభవంలో ఒక భాగం





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13:

దసరా పర్వదినం పురస్కరించుకుని నంద్యాల సాంస్కృతిక చరిత్రలో భాగమైన దసరా వేషాల పోటీలు విజయదశమి ముందు రోజు రాత్రి మున్సిపల్ టౌన్ హాల్ లో ఉన్న కళారాధన బహిరంగ వేదికపై ఘనంగా జరిగాయి. మధుర స్వీట్స్, నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో,కళారాధన సంస్కృతిక సంస్థ, నంద్యాల కమ్యూనికేషన్స్ సహకారంతో, నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డిల పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. దసరా వేషాల పోటీల కు ముందు శాస్త్రీయ ,ఆధునిక నృత్యాలలో వందలాదిమంది బాలబాలికలు సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ప్రదర్శనలు చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఫయాజ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి , కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కలీల్ , కౌన్సిలర్ నాగార్జున, జనసేన నాయకులు సుధాకర్ హాజరై ప్రదర్శనలు తిలకించి నృత్య ప్రదర్శన చేసిన కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఫయాజ్, తులసి రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దసరా వేషాలు నంద్యాల సాంస్కృతిక వైభవంలో ఒక భాగమని వాటిని కాపాడు కోవడం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఏటా ఈ దసరా వేషాల పోటీలు నిర్వహించడానికి సహకారం అందజేస్తామన్నారు.

ప్రథమ బహుమతి గా 40 వేల రూపాయలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, ద్వితీయ బహుమతి శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ మిద్దె శివరాం 30 వేల రూపాయలు, తృతీయ బహుమతి 20వేల రూపాయలు అన్సర్ జువెలర్స్ సౌజన్యంతో అంద చేస్తున్నారు.ప్రదర్శనలు ఇచ్చిన జట్లకు,అతిథులకు, నృత్య ప్రదర్శన పోటీలలో పాల్గొన్న వారికి పి.ఎ.వి. కన్ స్ట్రక్షన్స్ అధినేత పబ్బతి వేణు,పి.ఎం.జె జ్యువెలర్స్ సౌజన్యంతో జ్ఞాపికలను అందజేశారు. బహుమతుల రాని మిగిలిన జట్లకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల నగదు బహుమతులను గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతి రెడ్డి తులసి రెడ్డి, భవనాసి జువెలర్స్ అధినేతలు భవనాశి వాసు, మహేష్ లు అందజేశారు.ఈ సంవత్సరం దసరా వేషాలు పోటీలలో పట్టణంలోని 7 ప్రాంతాల నుండి బృందాలు పాల్గొనడం జరిగింది. లయబద్ధమైన డప్పు కు అనుగుణంగా ఆకర్షణీయమైన వేషధారణలు, విశేషంగా ఆకట్టుకునే ఆభరణాలు, చిత్ర విచిత్ర ఆయుధాలు,దుస్తులతో ప్రదర్శించే దుర్గ, భద్రకాళి నృత్య రూపక ప్రదర్శనలు రాత్రి 11 గంటల నుండి తెల్లవారి ఎనిమిది గంటల వరకు విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను అలరించాయి. ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు గ్రహీతలు డాక్టర్ రవి కృష్ణ, శివరామిరెడ్డి, రామసుబ్బయ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి బహుమతుల విజేతలను నిర్ణయించారు.

ప్రథమ బహుమతి బైటి పేట కాళీ టీం, ద్వితీయ బహుమతి అయ్యప్ప స్వామి ఆలయ గుడిపాటి గడ్డ టీం, తృతీయ బహుమతి దుర్గా జట్టు గెలుచుకోవడం జరిగింది.

బహుమతులను సోమవారం ఉదయం 10 గంటలకు రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డి, అచ్చు తెలిపారు.

# రణరంగాన్ని తలపించిన దేవరగట్టు బన్నీ ఉత్సవం..!





ఆంధ్ర ప్రగతి దేవరగట్టు అక్టోబర్ 13:

కర్నూల్ జిల్లా హొళగుంద మండలం దేవరగట్టులో ప్రతీయేటా దసరా సందర్భంగా కర్రల సమరం జరగడం సంప్రదాయంగా వస్తుంది. దాదాపు 800 అడుగుల ఎత్తైన కొండపై ..ఏపీలో ప్రతీయేటా దసరా పండుగ సందర్భంగా కర్నూల్ జిల్లా దేవరగట్టులో బన్నీ ఉత్సవాలు జరగడం సంప్రదాయం. ఈ ఏడాది కూడా కర్రల సమరం జరిగింది. ఉత్సవ మూర్తుల విగ్రహాలను దక్కించుకోవడానికి కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అర్ధరాత్రి ఒకటిన్నరకు జరిగిన బన్నీ ఉత్సవం ఒళ్లు గగుర్పాటు గొలిపే విధంగా సాగింది. ఈ ఉత్సవంలో 11 గ్రామాల ప్రజలు పాల్గొనగా.. 100మందికిపైగా గాయాలయ్యాయి. వీరిలో 12 మంది పరిస్థితి విషమంగా మారగా.. వారిని చికిత్స నిమిత్తం ఆలూరు, ఆదోని, కర్నూలు ఆసుపత్రికి తరలించారు. మాళ మల్లేశ్వర స్వామికోసం జరిగిన కర్రల సమరంలో గ్రామాల ప్రజలు కర్రలతో తలపడ్డారు. ఈ క్రమంలో పలువురికి తలలు పగిలి రక్తం చిందింది. ఐరన్ రింగ్ లు తొడిగిన కర్రలు, అగ్ని దివిటీలతో జైత్రయాత్ర కొనసాగింది. బన్నీ ఉత్సవాన్ని చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మందికిపైగా భక్తులు ఈ ఉత్సవాన్ని చూసేందుకు తరలివచ్చినట్లు అంచనా. బన్నీ ఉత్సవం నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కర్నూల్ జిల్లా హొళగుంద మండలం దేవరగట్టులో ప్రతీయేటా దసరా సందర్భంగా కర్రల సమరం జరగడం సంప్రదాయంగా వస్తుంది. దాదాపు 800 అడుగుల ఎత్తైన కొండపై వెలసిన మాళ మల్లేశ్వరస్వామి ఉత్సవంకు విశేష ప్రాముఖ్యత ఉందని అక్కడి స్థానికులు చెబుతారు. ఇక్కడ స్వామి దేవతా మూర్తులను కాపాడుకోవడానికి నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తులు ఒకవైపున.. అరికెర, అరికెరతండా, కురుకుంద, బిలేహాల్, సుళువాయి, ఎల్లార్తి, విరుపాపురం గ్రామాల భక్తులు మరోవైపున కర్రలతో కొట్లాటకు దిగారు.

# ఘనంగా పి.డి.ఎస్.యూ 50 సంవత్సరాల వేడుకలు



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 13:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఏర్పడి 2024 అక్టోబర్- 12,13 తేదీలతో 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తి కావస్తున్నా సందర్భంగా ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ లో పి.డి.ఎస్.యూ జాతీయ ఆర్గనైజింగ్ కమిటి అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ఆర్గనైజింగ్ కమిటి సభ్యుడు యు గనిరాజు బిగిపిడికిలి జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, మాజీ రాష్ట్ర నాయకులు రమణ, పో్వ రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అభిలాష్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, ఆంధ్రప్రదేశ్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఏర్పడి 2024 అక్టోబర్- 12,13 తేదీలతో 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తి కావస్తున్నా సందర్భంగా ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ లో పి.డి.ఎస్.యూ జాతీయ ఆర్గనైజింగ్ కమిటి అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ఆర్గనైజింగ్ కమిటి సభ్యుడు యు గనిరాజు బిగిపిడికిలి జెండా ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, మాజీ రాష్ట్ర నాయకులు రమణ, పో్వ రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అభిలాష్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, ఆంధ్రప్రదేశ్ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి రఫీ, కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ సతీష్, సహాయ కార్యదర్శి మిశ్రిన్ సూల్తనా, ఉపాధ్యక్షుడు కె భాను ప్రసాద్, సహాయ కార్యదర్శి వి సిద్ధు, కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు సోమశేఖర్ ,షాహిద్,గణేష్, ధరణి, సుమన్, జె గణేష్, సైదులు, రంజిత్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి రఫీ, కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ సతీష్, సహాయ కార్యదర్శి మిశ్రిన్ సూల్తనా, ఉపాధ్యక్షుడు కె భాను ప్రసాద్, సహాయ కార్యదర్శి వి సిద్ధు, కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు సోమశేఖర్ ,షాహిద్,గణేష్, ధరణి, సుమన్, జె గణేష్, సైదులు, రంజిత్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ గుడ్‌బుక్.. రెడ్‌బుక్ కు కౌంటరేనా..?

(మొదటి పేజి తరువాయి)

అంతేకాదు తానొద్దని చెబుతున్నా అన్యాయం చేసే వారి పేర్లను, అధికారుల జాబితాను తమ పార్టీ నేతలు రెడ్‌బుక్స్‌లో రాసుకుంటున్నారని చెబుతున్నారు వైఎస్ జగన్. తాను మాత్రం వైసీపీ కోసం కష్టపడే వారి పేర్లతో గుడ్‌బుక్ రాసుకుంటున్నానని అంటున్నారు. ఇక నో రివెంజ్ ఓన్లీ గుడ్డే అని చెప్పుకొస్తున్నారు. గుడ్‌బుక్‌లో రాసుకున్నవారందరికీ భవిష్యత్‌లో అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయట.

**రివెంజ్ పాలిటిక్స్‌కే జగన్ ప్రయారిటీ ఇచ్చారన్న విమర్శలు.**

రెడ్ బుక్ అంటే రివెంజ్ అన్నట్లుగా.. జగన్ మాటల్లో అర్థం అవుతోంది. గుడ్‌బుక్ అంటే మంచి చేసేందుకే అని చెప్పుకొస్తున్నారు. కానీ పవర్‌లో ఉన్నప్పుడు సొంత పార్టీ కార్యకర్తలను.. పార్టీ కోసం త్యాగం చేసిన లీడర్లు పట్టించుకోలేదన్న చర్చ ఉంది. అంతే కాకుండా రివెంజ్ పాలిటిక్స్ చేశారన్న ఆరోపణలు వైసీపీపై తీవ్రస్థాయిలో ఉన్నాయి.

ఒక రకంగా అరాచకాలు, అణిచివేతల వల్లే వైసీపీ ఘోర పరాజయం పాలైందన్న ఒప్పుకోలేని నిజం అన్న టాక్ కూడా ఉంది. ల్యాండ్, స్యాండ్, మైనింగ్‌తో పాటు ప్రతీ రంగంలో ఇష్టారీతిన వ్యవహరించడంతో పాటు తమను ప్రశ్నించిన వారిపై దాడులు చేశారని టీడీపీ గుర్తు చేస్తోంది. అప్పట్లో టీడీపీ ఆఫీస్ మీద దాడి, టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి కారు మీద అటాక్.. చివరకు చంద్రబాబు అరెస్ట్ వరకు జగన్ రివెంజ్ పాలిటిక్స్‌కే ప్రయారిటీ ఇచ్చారన్న విమర్శలు ఉన్నాయి.

**అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేసి అపోజిషన్‌లోకి వచ్చేసరికి నీతులా?**

అయితే జగన్ చెప్తున్న గుడ్‌బుక్‌ను వైసీపీ కార్యకర్తలు, ప్రజలే నమ్ముతారా లేదా అన్నది డౌట్‌గా అంటున్నారు సైకిల్ పార్టీ లీడర్లు. తొమ్మిదేళ్లు కష్టపడి పార్టీని నిలబెడితే అధికారంలోకి వచ్చాక తమను మరిచారన్న భావన వైసీపీ క్యాడర్‌లో ఇప్పటికీ ఉంది. అలాంటి జగన్ ఇప్పుడు గుడ్‌బుక్ అని చెప్తున్నారంటే మాకు నమ్మకం లేదు దొర అంటున్నారు టీడీపీ లీడర్లు. అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేసి అపోజిషన్‌లోకి వచ్చేసరికి నీతులు చెప్తున్నారన్న రివర్స్ అటాక్ చేస్తున్నారు. జగన్ గుడ్‌బుక్ ప్రస్తావన.. టీడీపీ విమర్శలు ఎలా ఉన్నా.. మాటలను చేతల్లో అమలు చేస్తారా లేదా అన్నది కూడా జనాలకు అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత జగన్ మీదే ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రభుత్వ అప్పులకు కారణమెవరు.?

(మొదటి పేజి తరువాయి)

.ఏపీ సర్కార్ కూడా అప్పుల్లో ఉంది. ఇది కొత్త విషయమేమి కాదు. గత ఎన్నికలప్పుడు ఆంధ్రప్రదేశ్ అప్పులే హాట్ టాపిక్‌గా ప్రచారం జరిగింది. వైసీపీ హయాంలో 13లక్షల కోట్ల అప్పులు చేసి..రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని టీడీపీ ఇప్పటికీ ఆరోపిస్తోంది. దేశంలో ఏ రాష్ట్రానికి అయినా ఎంతో కొంత అప్పు ఉంటుంది. కానీ జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఏపీ సర్కార్ చేసిన బాకీలు అయితే తలకు మించిన భారం అంటున్నారు. అడ్డూ అదుపు లేకుండా..రేపన్న ఆలోచనే లేకుండా అప్పుల మీద ఆధారపడే జగన్ పాలన నడించారని టీడీపీ చెబుతోంది. సంపద సృష్టించడం మీద ఫోకస్ చేయడం కంటే..ఏ శ్రమ లేకుండా అప్పు తెచ్చి అడ్డగోలుగా వ్యవహరించాని ఎక్స్‌పోజ్ చేస్తోంది.

**కూటమి సర్కార్ అధికారంలోకి రాకపోతే రాష్ట్రం గతి ఏమయ్యేదో?**

ప్రజలకు అయినా ప్రభుత్వాలకు అయినా అప్పు ఎప్పుడూ భారమే. ఉన్నదాంట్లో బతకడం వదిలేసి గొప్పలకు పోయి అప్పులు చేస్తే అభాసు పాలు కావాల్సిందే. భవిష్యత్ నిర్మాణం కోసం భయంతో చేసిన అప్పు ఎప్పుడూ సేఫే. కానీ బాధ్యత లేని బాకీ విలాసాలకు అలవాటు పడి చేసే అప్పు తలనొప్పే. గత ప్రభుత్వం అప్పులతో చేసిన తప్పులకు ఇప్పటి ఏపీ ప్రభుత్వం పరిస్థితి కష్టంగా ఉందంటున్నారు టీడీపీ నేతలు. ఇష్టారీతిన జగన్ చేసిన అప్పు ఇప్పుడు భారంగా మారిందని మండిపడుతున్నారు. ఏపీని గట్టెక్కించేందుకు సీఎం చంద్రబాబు కేంద్రం సహకారం కోసం చేతులు చాపే పరిస్థితి తెచ్చి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి రాకపోతే కేంద్రంలో తమ సహకారం బీజేపీకి అవసరం లేకపోతే..రాష్ట్రం గతి ఏం అయ్యేదో కూడా అర్థం కావడం లేదంటున్నారు. పోలవరం, అమరావతి నిర్మాణంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం సీఎం చంద్రబాబు కిందా మీదా పడి కేంద్రం నుంచి నిధులు తెస్తున్నారని చెప్తున్నారు.రాష్ట్ర ప్రజలు ఎందుకు అప్పుల పాలయ్యారో వైసీపీ చెప్పాలని డిమాండ్. వైసీపీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామంటోంది. ప్రజలకు ఇంటికెళ్లి డబ్బులు ఇచ్చామని అంటోంది. అలాంటప్పుడు రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు ఎందుకు అప్పుల పాలయ్యారో చెప్పాల్సిన బాధ్యత కూడా వైసీపీ మీదే ఉందనేది టీడీపీ వాదన. ప్రభుత్వం అప్పుల పాలైతే ప్రజలైనా బాగుపడాలి కదా అలా కాకుండా ప్రజలు కూడా అప్పుల పాలయ్యారంటే వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలు సక్సెస్ కాలేదని స్పష్టం అవుతోందని అంటోంది టీడీపీ.


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం14 అక్టోబర్ 2024

# నంద్యాలలో పొట్టేల్ చిత్ర బృందం సందడి



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13: నంద్యాల పోటేల్ సినిమా చిత్రబృందం సందడి చేసింది. ఈనెల 25వ తేదీ సినిమా విడుదల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా శ్రీ రామకృష్ణారెడ్డి మినీ ఆడిటోరియం వద్ద సినిమా హీరో యువచంద్రకృష్ణ పోటేల్ సినిమా విడుదల గురించి సినిమాలో ఉన్న సన్నివేశాల గురించి వివరించారు. హీరో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతుంది ఈనెల 25న తప్పక సినిమా థియేటర్లో చూడాలని కోరుతూ కోరుతూ ఈ సినిమాలో ఉన్న సన్నివేశం ఒక పాపకు చదువుకు సంబంధించిన సన్నివేశాలపై కెమెరామెన్ చిత్ర దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు ఆ పాప పాప చదువు ఎలా కొనసాగిస్తుంది ఎలా చదివిస్తాము ఎన్ని పోరాటాలు వచ్చినా పోరాడుతూ ముందుకెళ్తూ చదివిస్తామా లేదా అన్నదే ఈ సినిమా యొక్క ఉద్దేశం మీరు తప్పకుండా పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే కష్టం పోటేల్ సినిమాలో చూపించామని అంతేకాక ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి వస్తుందని ఒక విలేజ్లో ఎలా పొట్టేలు ఎంతో ప్రేమతో పెంచుకున్న పొట్టేలు తప్పిపోవడంతో ఒకవైపు పాప చదువు కోసం మరోవైపు పొట్టేలు తప్పిపోవడంతో వెతుకుతూ ఉన్న సన్నివేశాలు అద్భుతంగా చిత్రీకరించామని హీరో తెలిపారు మీరు అది మిస్ కాకుండా ఈ సినిమా చూడాలని హీరో తెలిపారు. యువతకు కావాల్సిన అన్ని అంశాలను సినిమాలో దర్శకుడు సాహిత్ చక్కగా చిత్రీకరించారని హీరో తెలిపారు. నంద్యాల జిల్లా వాసులు పట్టణ ప్రజలు అందరూ ప్రేక్షక దేవుళ్ళు మా సినిమా చూసి మమ్మల్ని ఆదరించాలని ప్రత్యేకంగా కోరుకుంటున్నాను సెల్ ఫోన్ లో ఓటిటిలో చూసే కంటే ప్రత్యక్షంగా సినిమా థియేటర్ కెళ్ళి చూడడం ఎంతో డిఫరెంట్గా సినిమా ఉంటుంది అందుకని తప్పకుండా అందరూ కుటుంబంతో కలిసి వీక్షించాలని కోరుకుంటున్నాను నంద్యాల ప్రజలకు ముఖ్యంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# దసరా వేషాలలో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన ఎన్ఎండి ఫయాజ్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13:** నంద్యాల ఎన్టీఆర్ మునిసిపల్ టౌన్ హాల్ నందు నంద్యాల బ్లడ్ సెంటర్ మరియు మధుర స్వీట్స్ వారి ఆధ్వర్యంలో దసరా వేషాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కార్యదర్శులు రాజా హుస్సేన్ , నంద్యాల బ్లడ్ సెంటర్ అచ్చు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని దసరా వేషాలు 2024 నందు గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. నంద్యాల లో దసరా వేషాలు వేయడం చాలా సంతోషమని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దసరా వేషాలు నిర్వహించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎంతో కష్టపడి శ్రమించి వేషాలను వేసి ప్రజలను ఆనందింపజేసి మన సంస్కృతిని ప్రజలకు తెలియజేసిన వేషదారులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నిర్వాహకులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, అశోక్ కుమార్ , ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్ , అన్నపురెడ్డి ప్రవీణ్ చిన్న , బాల జగన్ , వడ్డే జనార్ధన్, బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా,అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బన్ని ఉత్సవం..

## బన్ని ఉత్సవం ఇది ఒక సంబరం.!

**-బన్ని ఉత్సవం లో పోలీసులకు సహకరించిన ఇతర శాఖలకు, మీడియా వారికి ప్రత్యేక అభినందనలు : జిల్లా ఎస్పీ.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా అక్టోబర్ 13:
కర్నూలు జిల్లా, హొళగుంద మండలం , దేవరగట్టులో ఆదివారం దసరా పండుగ సంధర్భంగా బన్ని ఉత్సవాన్ని సంప్రదాయంగా కొనసాగించారు.
కట్టుదిట్టమైన భద్రత మధ్య బన్ని ఉత్సవం ముగిసింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మీడియాతో మాట్లాడుతూ..అక్టోబర్ 12 న దసర పండుగ సంధర్భంగా దేవరగట్టులో జరిగే బన్ని ఉత్సవం ప్రశాంతంగా ముగిసిందన్నారు. కళ్యాణం, భవిష్యవాణి, బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రతి ఏటా కన్న ఈ ఏటా వర్షాలు బాగా పడడం వలన పంటలు బాగా పండి ప్రజలు 2 లక్షల కు పైగా బన్ని ఉత్సవం కు వచ్చారన్నారు.
ఎక్కడా కూడా ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగలేదన్నారు. చిన్న చిన్న చెదురు , ముదురు ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.
చిన్న చిన్న గాయాలైనా వారికి ఆదోని సబ్ కలెక్టర్




సహకారంతో మెరుగైన వైద్యం అందించామన్నారు. 2 లక్షల మంది పై గా పాల్గొన్న ఈ బన్ని ఉత్సవంలో మొత్తం 60 మంది దాకా గాయాలు కావడం జరిగిందన్నారు. ( మొత్తం 60 మందిలో బన్ని ఉత్సవం సంధర్భంగా 30 మందికి , గుడి దగ్గర కొండ పైకి మెట్లు ఎక్కడం, దిగడం తోపులాట లో మరియు దూర ప్రయాణంలో చిన్న చిన్న ప్రమాదాలు ఇంకో 30 మందికి గాయాలు కావడం జరిగిందన్నారు). ఎవరికి కూడా ఎటువంటి ప్రాణ పాయం లేదన్నారు. ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయన్నారు. బందోబస్తు విధులలో కర్నూలు జిల్లా పోలీసులతో పాటు , ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు సిబ్బంది అందరూ కూడా బాగా విధులు నిర్వర్తించినందుకు అభినందిస్తున్నామన్నారు. ఈ బన్ని ఉత్సవం విజయవంతం కావడానికి మీడియా వారి సహకారం కూడా ఉందన్నారు. 5 డ్రోన్ల తో నిఘా ఉంచామన్నారు. ఎక్కడ కూడా హింసాత్మక ఘటనలు జరగలేదన్నారు. ఒక సంబరం లాగా జరిగిందన్నారు.
జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా టిడిపి పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి, ఆలూరు నియోజక వర్గ ఇంచార్జ్ వీరభద్రగౌడ్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, డిస్పీలు వెంకట్రామయ్య, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, డివిజనల్ పంచాయితి అధికారి నూర్జహాన్, ట్రైనీ డివిస్పీ ఉష శ్రీ, సిఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# 105 మద్యం షాపుల వేలం..

**పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు. -బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13:నంద్యాల జిల్లాలో 105 మద్యం షాపులకు సంబంధించి రేపు జరగనున్న వేలం పాట ప్రక్రియ నంద్యాల పట్టణంలోని కలెక్టర్ వారి కార్యాలయం వద్ద గల సెంటినరీ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది. 105 మద్యం షాపులకు 2221 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపుల వేలం నిర్వహణ.9 మంది ఇన్స్పెక్టర్లు 15 మంది ఎస్ఐ లు ,44 మంది హెడ్ కానిస్టేబుల్ ల్లు ,54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ,06 మంది ఉమన్ కానిస్టేబుళ్లు 03 హోంగార్డులు మొత్తం 131 మంది పోలీసు అధికారులు వారి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్ . యుగంధర్ బాబు, ఆపేసా వి.రాముడు,



ఇన్స్పెక్టర్లు సూర్యమౌళి, హనుమంతు నాయక్, వంశీధర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# నేడు పిజిఆర్ఎస్ ప్రజా వినతుల స్వీకరణ రద్దు

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 13:
ఈ నెల 14 తేదీ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు, మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ఉన్న నేపథ్యంలో ఈ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సత్ప్రవర్తనతో జీవిస్తూ, నేరాలు చేయరాదు

**-ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 13: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేడు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను (రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు) సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హిస్టరీ షీట్లు కలిగిన వారిని సంబంధిత పోలీసు అధికారులు హెచ్చరించారు.

# దసరా వేషాలలో విజేతలకు బహుమతు అందించిన గంగిశెట్టి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13 : స్మార్ట్ సిటీ నంద్యాల ఆధ్వర్యంలో గంగి శెట్టి దీపక్ కుమార్ సహకారంతో నంద్యాల దసరా వేషాల నృత్య ప్రదర్శన పోటీలు అక్టోబర్ 11 వ తేదీ పద్మావతి నగర్ లోని ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన పోటీలలో మొత్తం ఎనిమిది టీమ్స్ పాల్గొనడం జరిగింది. విజేతలకు గంగి శెట్టి విజయ్ కుమార్ బహుమతులు అందజేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి 50.000 రూపాయలు కాళి సురేష్ టీమ్ బైటి పేట వారు .రెండవ బహుమతి 30.000 రూపాయలు నందిని టీమ్ వైయస్సార్ నగర్ వారు .మూడోవ బహుమతి 20,000 రూపాయలు బాబు టీమ్ వారు అందుకోవడం జరిగింది. ప్రత్యేక బహుమతులు 10.000 రూపాయలు ప్రశాంత్ రామకృష్ణ టీమ్ , సుబ్రహ్మణ్యం టీమ్ గుడిపాటి గడ్డ , మహంకాళి టీమ్ మహానందిశ్వర స్వామి దేవాలయం , ప్రసాద్ టీమ్ , ఉప్పరి పేట టీమ్ , అందుకున్నాయి. దసరా వేషాల ప్రదర్శన చూసి నంద్యాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసి స్మార్ట్ సిటీ నంద్యాల వారి అభినందించారు.

# సొంతూరులో ఎంపీ బైరెడ్డి శబరి విజయదశమి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 13:
నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సభ్యులు, పారిశ్రామికవేత్త, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బైరెడ్డి లతమ్మ తదితరులు సొంతూరు ముచ్చుమర్రి గ్రామ ప్రజలతో కలిసి విజయదశమి పండుగ వేడుకలు జరుపుకున్నారు. జమ్మి చెట్టుకు షమీ పూజలు ఎంపీ శబరి నిర్వహించి, గ్రామస్తులతో కలిసి ఎంపీ శబరి స్వామి వారి గ్రామోత్సవ పల్లకి మోసి జమ్మిచెట్టు ప్రధక్షణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా నందికొట్కూరు పట్టణంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో కూడా ఎంపీ శబరి పాల్గొన్నారు.



# విస్తృతంగా వాహనాల తనిఖీలు.

**-పలువురికి జరిమానాలు.**



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 13: మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన దృవపత్రాలు, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేని 20 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.ప్రతి ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.ఆటోలు,నాలుగు చక్రాల, వాహనాలు నడిపేవారు, కచ్చితంగా యూనిఫాంలు ధరించాలని, వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉండాలని, సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోపిదేవిపై జగన్‌కు ఎందుకు అంత ప్రేమ..?




ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13: పార్టీ మారిన వాళ్లను జగన్ రెడ్డి అసలు సహించరు. ఎంతగా అంటే భూమా నాగిరెడ్డి చనిపోతే అసెంబ్లీలో సంతాపం చెప్పడానికి కూడా రాలేదు. బంధుత్వం ఉన్నా పలకరింపులకూ పోలేదు. నక్సలైట్లు అరకు ఎమ్మెల్యే కిరాడి సర్వేశ్వరరావును చంపేస్తే.. పార్టీ మారినందుకు బాగా అయిందని సంతోషపడ్డ నైజం ఆయనది. అలాంటి ఘోరమైన తీరు ఉన్న ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేసి మరీ టీడీపీలో చేరిపోయిన మోపిదేవిని మాత్రం అన్నా.. అన్నా అంటున్నారు. ఎంతో చేశానని చాన్స్ వస్తే ఇంకా ఎంతో చేసేవాడిని రేపల్లె కార్యకర్తల ముందు చెప్పుకున్నారు.జగన్ తీరు చూసి చాలా మంది ఆశ్చర్యపోయారు. మోపిదేవిని జగన్ ఎందుకు అంత గౌరవిస్తున్నారో అనుకున్నారు. కానీ కస్త వెనక్కి తిరిగి చూస్తే%ొా% జగన్ అక్రమాస్తుల కేసుల్లో వాన్ పిక్ వ్యవహారం వెలుగులోకి వస్తుంది. ఇందులో మోపిదేవి సహ నిందితుడు. ఆయన జైలుకెళ్లాడు కూడా. ఆ కేసులకు సంబంధించి సహ నిందితుడిగా ఉన్న మోపిదేవి అప్రూవర్‌గా మారితే జగన్ ఇరుక్కోవడం ఖాయం.. అప్పట్లో పెట్టబడుల శాఖ మంత్రిగా పనిచేసిన మోపిదేవికి వాన్ పిక్ భూముల కేసులో లొసుగున్నీ తెలుసు%ొా% ఇప్పుడా భయాందోళనలతోనే జగన్ మోపిదేవిపై ప్రేమ నటిస్తున్నారని అంటున్నారు.తండ్రి సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ జగన్ చేసిన క్విడ్ ప్రో కో వ్యవహారాల్లో అప్పటి మంత్రులు చాలా మంది నిందితులయ్యారు. వారు ఎలాంటి లాభం పొందలేదు . మొత్తం పెట్టుబడుల రూపంలో లంచాలు జగనే తీసుకున్నారు. కానీ మోపిదేవి లాంటి వాళ్లు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రాజకీయ భవిష్యత్ కోసం తప్పనిసరిగా జగన్ పంచన చేరాల్సి వచ్చింది. ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చానని జగన్ డప్పు కొట్టుకుంటున్నారు కానీ.. మండలి రద్దు డ్రామా ఆడి ఆయన పదవిని వెంటనే తీసేశారు. దాన్ని మాత్రం చెప్పుకోరు.

# దసరా వేషాలలో నంద్యాలదే మొదటి స్థానం

**ఎన్ఎండి ఫయాజ్.**

**-దసరా వేషాలను తిలకించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 13: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియం లో స్మార్ట్ సిటీ నంద్యాల ఆధ్వర్యంలో గంగిశెట్టి దీపక్ సహకారంతో ఏర్పాటుచేసిన దసరా ఉత్సవాలకు వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్బెడ్ సభ్యులు తులసి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న దసరా వేషాలను మన కళ్ళకు కట్టినట్టు చూపించిన స్మార్ట్ సిటీ నంద్యాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం దసరా వేషాలలో గెలుపొందిన వారికి మంచి మంచి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకుల ప్రోత్సాహంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు అలాగే దసరా వేషాలకు ముందుకొచ్చిన స్పాన్సర్లకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దసరా వేషాలను ఫయాజ్ తిలకించడం జరిగింది. అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది . అనంతరం నిర్వాహకులు ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో గంగిశెట్టి దీపక్ , నంద్యాల ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, టిడిపి నాయకులు తిరువీధి మణికంఠ , జనసేన నాయకుడు చందు , సుందర్ , కిచెన్ గార్డెన్ నిర్వహకులు ఎలా స్వామి అనీష్ రెడ్డి , విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


# విదేశీ మద్యం బాటిళ్ల ధరలపై ఏపీ సర్కార్ చట్ట సవరణ



ఆంధ్రప్రదేశ్ లో నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా రెండు రోజుల్లో ప్రైవేటు మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి. రాష్ట్రంలో మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ద్వారా సుమారు 17వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. నూతనంగా ప్రైవేటు వైన్ షాపులు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో దేశంలో తయారయ్యే విదేశీ మద్యం బాటిళ్లకు సంబంధించి ఎమ్మార్పీ ధరలపై ఏపీ ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఈ మేరకు అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. దీంతో ఎమ్మార్పీ ధర రూ.150.50లకుపైగా ఉంటే రూ.160కి పెంచేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉండనుంది. రాష్ట్ర గవర్నర్ ఆమోదం మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మరో అరుదైన గౌరవం

**-ఆస్ట్రేలియా విక్టోరియన్ పార్లమెంట్ సమావేశాలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 13: ఆస్ట్రేలియా విక్టోరియన్ లెజిస్లేటివ్ సెషన్‌కు హాజరైన భారత పార్లమెంటు సభ్యులు , భారతీయ సంతతికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులను సత్కరించి, గౌరవించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు. ఆస్ట్రేలియా దేశం మెల్బోర్న్ - విక్టోరియా ప్రభుత్వ శాసన మండలి విప్, ఓమ్ ఎంపీ లీ తర్లామిస్ భారతదేశంలోని నంద్యాల పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు.డాక్టర్ బైరెడ్డి శబరి వారి ఆహ్వానాన్ని అంగీకరించారు. అక్టోబర్ 17-19 వరకు జరిగే విక్టోరియన్ పార్లమెంటు సమావేశానికి హాజరవుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం చెప్పారు. మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రసంగించగలనని, భారతదేశ సాంస్కృతిక, ప్రభుత్వ సంబంధాలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ప్రదానం చేస్తానని శబరి వివరించారు. అలాగే నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విక్టోరియా ప్రభుత్వం మద్దతుతో ఆస్ట్రాలయ నిర్వహించే కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరవుతారు. ఆస్ట్రేలియన్ కమ్యూనిటీకి విశిష్ట సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన వైద్యులు, నర్సుల అసాధారణమైన సహకారాన్ని జరుపుకోవడం, గుర్తించడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఈ గుర్తింపు ఆస్ట్రేలియాలో ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలో భారతీయ వారసత్వానికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు పోషిస్తున్న కీలక పాత్రను హైలైట్ చేస్తుందని, రెండు దేశాల మధ్య శాశ్వతమైన సంబంధాన్ని బలోపేతం చెబుతుందన్నారు.నాకు ఈ అవకాశం కల్పించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నేను మన దేశం, ఆంధ్ర రాష్ట్రం గర్వపడేలా పని చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# కూటమి ప్రభుత్వ ఇసుక విధానంపై జగన్ ఫైర్



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13: పక్క వీధిలో జరగని దొంగతనం జరుగుతోందని ఒక ఘరానా దొంగ పెద్దగా అరిచి, గోలపెట్టి, ప్రజలంతా అటు వెళ్లగానే, మొత్తం ఆ ఇళ్లలో దోపిడీలకు దిగాడంట. ఇసుక దోపిడీ వ్యవహారంలో చంద్రబాబు తీరు కూడా అలాగే ఉందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానంపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జగన్ స్పందించారు. గత ప్రభుత్వం మీద నిందలు వేసి, అబద్ధాలు చెప్పి, ఇప్పుడు ఇసుక వ్యవహారంలో చంద్రబాబు చేస్తున్నదేంటి అని జగన్ నిలదీశారు. అందుకే చంద్రబాబునే అడుగుతున్నా.. రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తోందా? లభిస్తే ఎక్కడో చెప్పగలరా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవి, ఇప్పుడు అదికూడా లేదన్నారు. అసలు ఇసుక కొందామంటేనే గతంలో కంటే రేటు రెండింతలు ఉందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ ఊరూరా డప్పువేసిన విషయాన్ని మరిచిపోయారా? ఇది ప్రజలను పచ్చిగా మోసం చేయడం కాదా? అధికార దుర్వినియోగంతో ఇసుకచుట్టూ ఒక మాఫియాను మీరు ఏర్పాటు చేయలేదా? భరించలేని రేట్లతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారా? లేదా? అంటూ జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తొలి క్షణంలోనే టీడీపీ, కూటమి పార్టీలకు చెందిన నేతల చూపులు ఇసుక నిల్వలపై పడ్డాయన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా వైసీపీ ప్రభుత్వం స్టాక్ యార్డుల్లో ఉంచిన సుమారు 80 లక్షల టన్నుల్లో సగం ఇసుక మీ ప్రభుత్వం వచ్చి నెల రోజులు గడవక ముందే ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచే టీడీపీ, ఆ కూటమికి చెందిన పార్టీల నేతలు దోచేయలేదా? కొండల్లా ఉండే ఇసుక నిల్వలు కొన్నిరోజుల వ్యవధిలోనే మాయం అయిపోయాయన్నది నిజంకాదా? అని ప్రశ్నించారు. 2014 - 19 మధ్య ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి కూడా ఆదాయం రానీయకుండా పక్కా అవినీతి పథక రచనతో ఇసుకను దోచేసిన వ్యవహారం మళ్లీ ఇప్పుడు పునరావృతం అయిందన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దీనికి సృష్టికర్త, మూలపురుషుడు మీరే కదా చంద్రబాబు అంటూ వ్యాఖ్యానించారు. ఆ రోజుల్లో ఇసుక బాధ్యతలను మొదట ఏపీఎండీసీకి అప్పగించారు, ఆ తర్వాత డ్వాక్రా సంఘాలకు ఇస్తున్నామన్నట్టు గా బిల్డప్ ఇచ్చారు, రెండు నెలలు కాకుండానే దాన్నీ రద్దుచేసి టెండర్లు నిర్వహిస్తామన్నారు, చివరకు ఎలాంటి చట్టబద్ధత లేకుండా ఉచిత ఇసుక పేరుతో ఒకే ఒక్క మెమో ఇచ్చి అప్పనంగా మీ మనుషులకు అప్పగించారని ఆరోపించారు. మొత్తంగా 19 జీవోలు ఆ ఐదేళ్లలో ఇచ్చారన్నారు. ఈ నది, ఆ నది అని లేకుండా ప్రతి చోటా ఇసుకను కొల్లగొట్టి వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని జగన్ ఆరోపించారు.

# సీఐడీ విచారణకు జెత్వానీ కేసు



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13: ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒకేసారి మూడు కీలక కేసులను సీఐడీ విచారణ కు అప్పగించాలని నిర్ణయించింది. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసు తో పాటుగా సంచలనం సృష్టించిన సినీనటి కాదంబరీ జెత్వానీ కేసునూ సీఐడీకి అప్పగిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీచేశారు.దీంతో, ఈ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ముఖ్యలకు ఉచ్చు బిగుస్తోంది.

### సీఐడీకి అప్పగింత

ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మూడు ప్రధాన కేసులను సీఐడీకి ఇవ్వాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో చంద్రబాబు నివాసంతో పాటుగా టీడీపీ కార్యాలయం పైన జరిగిన దాడుల కేసుల పైన ప్రస్తుతం విచారణ సాగుతోంది. దీంతో పాటుగా నటి జెత్వానీ కేసు ను సీఐడీకి అప్పగించింది. వైసీపీ హాయంలో నాటి సీఎంఓ, డీజీపీ కార్యాలయంతో పాటుగా విజయవాడ లో పని చేసిన కీలక పోలీసు అధికారుల పై అభియోగాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసు విచారణ కొనసాగుతోంది. పోలీసు అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఇందులో వైసీపీ నేత విద్యా సాగర్ ను పోలీసులు విచారించారు.

### ప్రభుత్వ నిర్ణయం వెనుక

ఇప్పుడు ఈ కేసును సీఐడీకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే విధంగా గన్నవరం టీడీపీ కార్యాలయం..చంద్రబాబు నివాసం దాడులను కూటమి ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.ఈ కేసుల తీవ్రత..వాటి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ రెండు కేసులను సీఐడీకి బదిలీ చేయాలనే ఈ నిర్ణయంతో ఇందులో ప్రమేయం ఉన్న వారికి ఉచ్చు బిగుసుకుంటోంది. ఇప్పటికే ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న నేతలను పోలీసులు విచారించారు. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పైన అభియోగాలు ఉన్నాయి. మిగిలిన వారు సుప్రీంకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. వారి విచారణకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.

అదే విధంగా చంద్రబాబు ఇంటి పైన దాడి కేసులో ఇప్పటికే మాజీ మంత్రి జోగి రమేశ్ ను పోలీసులు విచారించారు. ఈ రెండు కేసుల్లో వైసీపీకి చెందిన క్రిష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు నేతలు ఉన్నారు. పార్టీ ముఖ్య నేత సజ్జల ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. ఇక, ఇప్పుడు ఈ మూడు కేసులు సీఐడీకి అప్పగించటంతో ఇందులో ప్రమేయం ఉందని భావిస్తున్న వైసీపీ నేతల మెడకు ఉచ్చు ఖాయంగా కనిపిస్తోంది. ప్రధానంగా జెత్వానీ కేసులో వైసీపీ హయాంలో కీలక స్థానాల్లో ఉన్న ముఖ్య నేతలను విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, సీఐడీ నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.